



మనాశ్రీ కవితలు...

# నాలో ...

## (కవితా సంపుటి)

మంచితనం ప్రతిబింబించినా,
మాలిన్యాన్ని వెదజల్లినా, మనిషికే సాధ్యం
పదిమంది కలసి చెబితే అబద్ధం నిజం
ఒక్కరు నిజమంటే అది అబద్ధం - ఇది నేటి సమాజం

-మనోశ్రీ

రచయిత

మనోశ్రీ

మనోశ్రీ

నాలో...


**నాలో ...** (కవితా సంపుటి)

**(సర్వస్వామ్యములు రచయితవి)**

ప్రథమ ముద్రణ : **ది. 14-3-2008**

ప్రతులు : **1000**

వెల : రూ. **32/-**

ప్రతులకు :

**ప్రజాశక్తి బుక్‌హౌస్,** చిక్కడపల్లి
హైదరాబాద్ మరియు ప్రజాశక్తి అన్నిబ్రాంచీలలో

**విశాలాంధ్ర బుక్‌హౌస్,** చిక్కడపల్లి
హైదరాబాద్ మరియు విశాలాంధ్ర అన్నిబ్రాంచీలలో

**శ్రీమోహన్ పబ్లికేషన్స్,**
రాజమండ్రి.

**మణికంఠ బుక్‌స్టాల్,**
మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

**శ్రీలక్ష్మీగణపతి బుక్స్, స్టేషనరీ & జనరల్ స్టోర్స్**
మెయిన్‌రోడ్డు, కొవ్వూరు.

**మద్దూరి వెంకట విజయలక్ష్మి**
డోర్ నెం. 12-4-55, ఆంజనేయస్వామి గుడివద్ద,
బసివిరెడ్డిపేట, కొవ్వూరు - 534350, ప॥గో॥ జిల్లా.
ఫోన్: 08813-234959, సెల్ : 9490110960, 99855 76938

ముఖచిత్రం : గువ్వల కెనడి, రాజమండ్రి

డిజైనింగ్ & ముద్రణ :
శ్రీలక్ష్మీగణపతి బైండింగ్ వర్క్స్
మెయిన్‌రోడ్డు, కొవ్వూరు, ప॥గో॥ జిల్లా.
ఫోన్ : 08813 - 231575


స్నేహితుల సౌజన్యంతో....

# అంకితం



నాకు సంస్కారాన్ని నేర్పి క్రమశిక్షణతో పెంచి,
నాలో స్ఫూర్తిని కలిగించిన తల్లిదండ్రులు
శ్రీ మద్దూరి గణపతిశాస్త్రి గారు, శ్రీమతి
అన్నపూర్ణలకు నా అక్షరాలు అంకితం

మనాశ్రీ



మనాశ్రీ, విజయలక్ష్మి దంపతులు

# నాలో ... (కవితా సంపుటి)


నా మాట 5

అభిప్రాయాల్లో

శుభాశీస్సులు । స్వామి ప్రకాశానందేంద్ర సరస్వతి 8

శుభాకాంక్షలు - వి.వి. వినాయక్ 9

నేస్తమా బాగుంది - ఎస్. వీరేంద్రరెడ్డి 9

శుభాభినందనలు - కె.యస్.ఆర్. జగదీష్ 10

మనసులో మాట - రాయప్రోలు వెంకటకామేశ్వరశర్మ 11

భవత్ ప్రయత్నః సఫలో భవతు - దోర్భల ప్రభాకరశర్మ 13

ఉన్నమాట - కైలా విజయమోహన్‌కుమార్ 14

ఇందులో ...

జీవన సమరం ........ 15

మృగం ........ 16

సమాజమా నీపయనమెటు ........ 17

నరం లేక ........ 18

చెదిరిన కల ........ 19

మసిబారిన జీవితం ........ 20

ఉగాదికి న్యూ 'సెన్స్' ........ 21

నెత్తురు చుక్క........ 22

షడ్రుచుల సమ్మేళనం ........ 23

జీవనకాలం ........ 24

ఓ లౌక్యపు మనిషీ జాగ్రత్త ........ 25

మధ్యతరగతి మహాభారతం ........ 26

మారని తలరాతలు ........ 27

ఆ రోజు రాత్రి ........ 28

ఎన్నికల గలాటా ........ 29

కొత్త కోణం ........ 30

ఎన్నికల సంరంభం ........ 31

నిలువు దోపిడీ ........ 32

తుదిశ్వాస ........ 33

యువతా మేలుకో ........ 34

అరణ్యరోదన ........ 35


మురికి ........ 36

రైతన్నా! ఓ రైతన్నా ! ........ 37

మేలుకొలుపు ........ 38

ముగింపు ........ 39

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్రీకామేశ్వరీ అమ్మవారి దివ్య ఆశీస్సులతో...

# నా మాట

తరాలు మారాయి - అంతరాలు పెరుగుతున్నాయి. నాగరికత పెరిగింది. మారిన టెక్నాలజీలో ఆనందాన్ని ఆస్వాదిస్తున్నాం. అదే తరుణంలో మనం ఏం కోల్పోతున్నాం? మానవతా విలువలు మృగ్యమవుతున్నాయి. నీతి అనే పదానికి కొత్త అర్థం - మంచి అనే శబ్దానికి వక్ర భాష్యం. పేరుకోసం ప్లాస్టిక్ నవ్వులు - గొప్పతనం కోసం లేని ఆర్భాటాలు కొని తెచ్చుకుంటున్నాం. సమాజంలో మన కళ్ళముందర ఏం జరుగుతున్నా చేష్టలుడిగి చూస్తున్నాం. వారించలేక నిస్తేజంగా ఉంటున్నాం. ధైర్యం చాలక కొన్ని, ఎదిరించే శక్తిలేక కొన్ని, మనకెందుకులే అని మరికొన్ని. వాస్తవాలను చెప్పాలని, అన్యాయాన్ని ఎదిరించాలని మనసులో వుంటుంది. కాని ప్రస్తుత సమకాలీన పరిస్థితుల్లో భావవ్యక్తీకరణ చెయ్యలేక పోతున్నాం. తప్పు అని ఖండించలేకపోతున్నాం. తప్పుని తప్పు అని అందరూ చెబుతున్నారు. ఆచరణ మాత్రం శూన్యం. కారణం అభద్రతాభావం. నిజం నగ్నంగా ఉంటుందని పూర్వీకులు ఎప్పుడో చెప్పారు. ఆ నిజాన్ని భరించే స్థితిలో ప్రస్తుత సమాజం లేదు. కళ్ళ ముందర జరిగిన ఘోరాన్ని అబద్ధంగా భావిస్తున్నాం. మనం చేసే తప్పులను సరిదిద్దుకోవడానికి న్యాయం అనే పదాన్ని వాడుకుంటున్నాం. నేరాలు-ఘోరాలు అంటూ జరిగిన దారుణాలను అసభ్యంగా, అశ్లీలంగా చూపిస్తుంటే వారించలేక పోతున్నాం. కలియుగం అంటున్నారు కాని ప్రస్తుతం ఏ యుగంలో ఉన్నామో మనకే తెలియని పరిస్థితి. బహుశా తిరిగి ఆదిమానవుల కాలానికి వచ్చేసామేమో అనిపిస్తోంది. మారిన సంస్కృతిలో టెక్నాలజీ ఆధునికీకరించబడి, మనిషి అవసరాలు వేగంగా తీరి, హైటెక్ యుగంలో ఓలలాడుతున్న తరుణంలో, అంతే వేగంగా తెలుగు సంస్కృతిని, భారతీయ సంప్రదాయాల్ని, పచ్చదనపు పల్లెశోభను, బంధాలను, మమకారాలను, ఆత్మీయతలను, మానవతా విలువల్ని కోల్పోతున్నాం. మంచి మాటలతో మెప్పించినా, మంచితనంతో ముంచినా మనిషికే చెల్లు. ఖచ్చితమైన మనస్తత్వం ఉంటే సమాజానికి ఎదురొడ్డక తప్పదు. కాలానికి అనుగుణంగా నాలుకతో లాస్యం చేయించగలిగేవారే ఆధునికోత్తములు.

ప్రస్తుత సమాజం నడుస్తున్న తీరులో అంతరించిపోతున్న నైతికభావాలు, ప్రజ్వరిల్లుతున్న విపత్కర పరిస్థితులు, జరుగుతున్న ఘోరాలు చూసి ప్రేరితమై

## నాలో...


అవకాశం 10వ పేజీ

రక్తపుటేరుల 28వ పేజీ

ఇదే మధ్యతరగతి మహాభారతం 26వ పేజీ

సంచరించు తెలివిగా 24వ పేజీ

ప్రాణాలతో చెలగాటాలాడతా 16వ పేజీ

క్రూరులను చేస్తుంది. 8వ పేజీ

పాత్రికేయ మిత్రులు. మనాశ్రీ కవితకు వెలుగుచూపి, ప్రాణంపోసి, స్థిరత్వాన్ని కలిగించిన శ్రీ పొన్నాడ సుబ్రహ్మణ్యం, మనాశ్రీ పేరును ప్రజ్వలించి, చక్కటి సలహాలతో అక్షరోద్వేగం రగిల్చిన శ్రీ ఉలుసు ఉదయభాస్కరరావు, వెన్నుతట్టి ప్రోత్సహించిన శ్రీయుతులు గోలి వెంకటరత్నం, మద్దిరాల సుందరరామయ్య (శర్మ), ఆకుల శ్రీనివాస్, మంగిన రాము, నాయుడు, రమేష్‌ఖాన్, కిరణ్, సిటీకేబుల్ - మైపాల రాంబాబు, యువరాజ్ కేబుల్ అధినేత దుద్దుపూడి రాము, కథారచయిత శ్రీ ఎమ్.వి.ఎస్.ఎస్. ప్రసాద్, చెరుకూరి శ్రీనివాస్, చాగల్లు గ్రామసర్పంచ్ శ్రీ గంద్రోతు కృష్ణారావుగార్లు నన్ను ప్రోత్సహిస్తున్న ఆర్.డబ్ల్యు.ఎస్ కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీ వెంపటి గోపాలకృష్ణగారు, మేనేజర్ శ్రీ కరేటి రఘురామయ్య గారు మరియు నా సోదరసిబ్బంది ప్రతిఒక్కరు ఇలా ఎంతోమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించి, సహకరిస్తున్న వారందరికీ ఋణపడి ఉంటాను.


ప్రేక్షకుల చప్పట్లు, ప్రోత్సాహం, కళాకారుల ఊపిరి. నా కవిత విన్నా, కథ విన్నా, పాట విన్నా, నాటిక విన్నా, ప్రతీ దానికి న్యాయనిర్ణేత నా కన్నతల్లి శ్రీమతి అన్నపూర్ణ. నేను పొందే ఖ్యాతి నా మాతృమూర్తి ఘనతే. రాత్రనక, పగలనక ఓర్పుతో నా రచనా వ్యాసంగాన్ని నిశితంగా పరికిస్తూ నా విజయంలో సగభాగం నా అర్ధాంగిగా ఆమె పేరుతోనే విజయాన్నందిస్తున్న వెంకట విజయలక్ష్మి పాత్రను ఏ విధంగా ప్రస్తుతించగలను. నా మేనమామ శ్రీపాద శ్రీనివాసరావు, అక్క కామేశ్వరి శ్రీకాంత్‌ల సహకారం మరచిపోలేనిది.

నా సంకలనాన్ని ప్రయత్నాన్ని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేసిన సెన్సేషనల్, మెగా, డైనమిక్, సినీ దర్శకులు శ్రీ వి.వి. వినాయక్ గారికి, నా భావాలను పంచుకుంటూ అన్నయ్యా అని మనసారా పిలుస్తూ వారి అభిప్రాయాన్ని అందించిన మరో సినీ దర్శకులు శ్రీ ఎస్. వీరేంద్రరెడ్డి గారికి, టి.వి. సీరియల్ 'ఆత్మ' రచయిత శ్రీ కె.ఎస్.ఆర్. జగదీష్ గార్కి, నా గురువుగారు శ్రీ డా॥ రాయప్రోలు వెంకట కామేశ్వరశర్మ గారికి, గురుతుల్యులు, సంస్కృత ద్విశతావధాని ఆచార్య దోర్బల ప్రభాకరశర్మ గారికి, జిల్లా పరిషత్ ఆడిట్ ఆఫీసర్, నా హితులు శ్రీ కె. విజయ మోహన్ కుమార్ గార్కి వారి ఆశీస్సులతో ఆశీర్వదించినందుకు నా హృదయాక్షరసుమాలు సమర్పిస్తున్నాను.

అడిగిన వెంటనే తక్కువ వ్యవధిలో అందమైన ముఖచిత్రాన్ని గీసి ఇచ్చిన అంతర్జాతీయ ఖ్యాతి పొందిన చిత్రకారులు శ్రీ గువ్వల కెనడి గారికి, ఈ కవితల ప్రూఫ్ రీడింగ్‌లో సహకరించిన పొన్నా కృష్ణబాబు గారికి నా కృతజ్ఞతలు.

కవిగా, రచయితగా నా ప్రయత్నాన్ని గమనించి మంచి మనస్సుతో ఆదరించి మరిన్ని రచనలకు ప్రేరణ కలిగించాలని పాఠకదేవుళ్లకు సవినయంగా నా విన్నపం.


మీలో ఒక్కడు
మీ ....
మనాశ్రీ



## స్వామీ ప్రకాశానందేంద్ర సరస్వతీ

# శుభాశీస్సులు

శ్రీ మనాశ్రీకి మంచి సాహిత్యప్రతిభ ఉన్నది. మనుష్యులలోని దోషాలను, కౄరత్వాలను సరిదిద్దాలంటే చాలా కష్టమైన పని. దానికి మంచి ఉపాయం ఆత్మ విమర్శే గాని, మరొకరు నిందిస్తే, శిక్షించటానికి ప్రయత్నిస్తే సఫలం కాదు. ఎందుకంటే అది కౄరుల అభిమానాలను రెచ్చగొట్టి వారిని ఎక్కువ కౄరులను చేస్తుంది. వీరి కవితలు మనలోని దుర్గుణాలను - అద్దంపట్టి చూపిస్తూ సున్నితంగా వెక్కిరిస్తూ ఆలోపాలపట్ల మనలను మేలుకొనేటట్లు చేస్తాయి. వారి సహృదయత వలన ఆయన భగవంతుడి అనుగ్రహపాత్రుడై, సద్గతిని పొందుగాక అని ఆశీర్వదిస్తున్నాను.



ఆధ్యాత్మ ప్రకాశ కార్యాలయం
**68, 6వ మెయిన్, 2వ బ్లాకు, త్యాగరాజనగరం, బెంగుళూరు - 28**



## శుభాకాంక్షలు

మనాశ్రీ రచనాశైలి, సామాజిక స్ఫూర్తి బాగున్నాయి. నాలో... కవితా సంపుటి మనాశ్రీ అభ్యుదయ భావాలను ప్రతిబింబిస్తుంది. ఆయన మరిన్ని కవితా సంకలనాలను వెలయించాలని రచయితగా అందరి ఆదరణనొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... నా శుభాకాంక్షలు....

వి.వి. వినాయక్
సినీ దర్శకులు

హైదరాబాద్
ది. 19-2-08



## నేస్తమా! బాగుంది...

మనాశ్రీ గారి కవితలలో, రచనలలో
ఆయన పదప్రయోగం బాగుంటుంది.
సమాజం మీద ఆయన మమకారం,
ఆయనకున్న అవగాహన ఆయన రచనల్లో మనకి
చాలా క్లియర్‌గా తెలుస్తుంది.

- ఎస్. వీరేంద్రరెడ్డి
ఫిల్మ్ డైరక్టర్

హైదరాబాద్
ది. 18-2-08



# శుభాభినందనలు

మనిషిలోని ఆక్రందనే భాషకు పునాది. కవితకు నాంది. ఆ కవిత, భాషా సౌందర్యాన్ని ఆస్వాదించే ఏ కొద్దిమందికో పరిమితం కాకూడదు. అది పామరులకు సైతం అర్థమైనప్పుడే ఆ భావనకు పరమార్థం. ప్రయోజనం. అటువంటి ప్రయోజనాన్ని ఆశించి, సరళమైన మాటలతో, తేనెలొలికే, లేలేత తేట తెనుగులో ముక్కుకు సూటిగా, కుండబద్దలుకొట్టినట్టు, వాస్తవికతను, దాని కాఠిన్యాన్ని తన మాటలకూర్పులో కలిపి దట్టించగల నేర్పు కల్గిన మా మిత్రులు మనాశ్రీ. అందరూ, గౌరవం ముందుగా తమకే దక్కాలనుకుంటారు. కాని మా మనాశ్రీ, నాకవితకు గౌరవం దక్కితే చాలంటారు. అందుకే అందరికి, పేరు మొదట్లో 'శ్రీ' చేర్చితే మా కవిగారికి చివర్న చేరుస్తాం. అంచేత అగ్రతాంబూలం ఆయన కవితలకే.

ఆయన ఉపయోగించే పదాలలో భావుకత ఎంత ముచ్చటగా కన్పిస్తుందో, అవే పదాలు పదునుదేలి మన చుట్టూ వున్న సమాజాన్ని వున్నదివున్నట్టుగా పలికిస్తూ మనల్ని కదిలిస్తాయి. మన ఉదాసీనతను ప్రశ్నిస్తాయి. వన్నె తగ్గుతున్న తెలుగుతనాన్ని "....ఆనాడు వన్నె తరగని పరికిణీ ఓణి, ఈనాడు తళుకు బెళుకుల గాగ్రా చోళి, ఆంగ్లమంటే మమకారం, తెలుగంటే వెటకారం" అంటూ ఉగాది న్యూసెన్సు కవితలో తెలుగుకు మనం పట్టించిన తెగులుకు చింతిస్తూనే, ఓ లౌక్యపు మనిషీ, నిజం నిలదీస్తే నీవు అంతం అంటూ హెచ్చరిస్తాడాయన. నెత్తుటి చుక్కలో అనే మరో కవితలో, మూఢనమ్మకాలకు వశమైపోయి, జీవహింస చేసే వారిపై ధ్వజం ఎత్తుతూ, అప్పుచేయాలంటే భయం, అడుక్కోవాలంటే అభిమానం అంటూ మధ్య తరగతి సగటు మనిషి జీవిత పోరాటాన్ని, ఆరాటాన్ని ఆవేదనతో వ్యక్తం చేస్తాడు.

మృదు మధురమైన రమ్యమైన భాషా సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం అరుదైపోయిన నేటి సాహితీవనంలో మనాశ్రీ ఒక స్వాతి జల్లులాంటి కవి. తన సృజనతోను, భాష పై తనకున్న మక్కువతో రంగరించి తట్టిలేపి లోకాన్ని చూపితే, స్పందన తప్ప కుండా వుంటుందనే ఆశాభావం, అణువణువునా కన్పరిచే ఒక మంచి కవి మనాశ్రీ. మనందరి సిరి అనదగ్గ మనాశ్రీ.


కె. యస్. ఆర్. జగదీష్

టి.వి. & సినిమా చిత్రానువాద రచయిత,

79-17-22, శ్యామలానగర్, రాజమండ్రి.

సెల్ : 9393947799, 9392185872.

ఫోన్ : 0883 6556642.

సాహిత్య విద్యాప్రవీణ, సాహిత్య విశారద,
డాక్టర్ రాయప్రోలు వెంకట కామేశ్వర శర్మ,
ఎమ్.ఎ., పిహెచ్.డి.,
సంస్కృత విభాగాధిపతి,
ప్రభుత్వ అటానమస్ కళాశాల, రాజమండ్రి.



# మనసులో..... మాట

కవిత్వం ఒక లలితకళ. అది కేవలం పురాకృతమైన సుకృతానికి ఫలం. అందువల్లనే మహా పండితులైన కవితా కన్యక కటాక్షానికి పాత్రులు కాలేకపోయిన వారిని కూడా చూస్తూ ఉంటాము. అటువంటి కవితాకన్యక చి॥ మనాశ్రీని వరించింది. అతని శ్రేయస్సు కోరే నాలాంటి వారికి అంతకంటే కావలసినదేముంటుంది?

చి॥ మనాశ్రీ కవిత్వంలో కవిత్వానికి ఉండవలసిన ప్రామాణికమైన లక్షణాలు ఉన్నాయి. చిన్నతనం నుండీ ముక్కుకు సూటిగా నడిచే స్వభావం, అవినీతిని, అసత్యాన్నీ సహించలేని వ్యక్తిత్వం గల మనాశ్రీ తన రచనల ద్వారా సమాజిక చైతన్యం తీసుకురావాలని ప్రయత్నించినట్లుగా అనిపించకమానదు.

కొన్ని కవితల్లో సమాజాన్ని సంస్కరించాలనే తపన, మరికొన్ని కవితల్లో సమాజంలో వంచనకు గురవుతున్న అమాయకుల పట్ల ఆవేదన కన్పిస్తాయి. ఒక కవితలో ఐతే..

'అందితే జుట్టు పట్టుకుంటావు
అందకపోతే కాళ్ళు పట్టుకుంటావు
ఎదురుగా పొగుడుతావు
చాటుగా తిడతావు' .... అంటూ.....

లౌక్యపు మనిషిని కాలర్ పట్టుకుని నిలదీస్తాడు నడత మార్చుకోమని సలహా ఇస్తాడు. 'మృగం' అనే కవితలో మనిషిలోని క్రౌర్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ 'మాటలు నేర్చిన మృగం' అంటాడు.

'నరం లేక........' అనే కవితలో అవకాశవాది యొక్క మనస్తత్వాన్ని గడుసుగా దుయ్యబడతాడు.

*'నిజం అంతరాత్మకు తెలిసినా నిజాన్ని అబద్ధంగా*
*అబద్ధాన్ని నిజంగా హేతుబద్ధంగా తర్కించగలదు'*

*'బిచ్చగాడిని బిల్‌గేట్ అని చెప్పగలదు*
*బిన్ లాడెన్‌ను మహాత్ముడని నిరూపించగలదు*
*న్యాయాన్ని అన్యాయంగా చిత్రీకరించగలదు*
*ధర్మరాజు చేత అబద్ధాన్ని, మేధావిచేత తప్పును పలికించగలదు'*

అంటూ వర్ణించిన తీరు కవియొక్క లోక పరిశీలనకి అద్దం పడుతుంది. ఇందులోని చమత్కారం చి॥ మనాశ్రీ కవితా విన్యాసంలోని పరిణతికి ఒక మచ్చుతునక.

అయితే మనాశ్రీ కవిత్వం కేవలం సమాజంలోని లోపాలను ఎత్తిచూపడానికి మాత్రమే పరిమితం కాలేదు. 'షడ్రుచుల సమ్మేళనం' లాంటి కవితల్లో ఆహ్లాదకరమైన భావుకత కూడా కనిపిస్తుంది.

ఇలా ప్రతి కవితలో ఏదో ఒక మెరుపు కనిపిస్తూనే ఉంటుంది. చి॥ మనాశ్రీ కేవలం కవితలతో సరిపెట్టుకోలేదు. కథలు, నాటికలు వంటి సారస్వతప్రక్రియల్లో కూడా తానేమిటో నిరూపించుకున్నాడు. నాటికలకు దర్శకత్వ బాధ్యతలు చేపట్టి ప్రముఖుల ప్రశంసలకు పాత్రమయ్యాడు. చి॥ మనాశ్రీ కలంనుండి మరెన్నో రచనలు వెలువడాలని, పాఠకుల ఆదరాభిమానాలు చూరగొనాలని, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.... ఆశీర్వదిస్తున్నాను.

*- రాయప్రోలు వెంకటకామేశ్వరశర్మ*

కొవ్వూరు
సర్వజిత్, మాఘశుద్ధ సప్తమి

# "భవత్ ప్రయత్నః సఫలో భవతు"



దారిద్ర్యం దరహాసం ధరహాసం 'ధర'హాస్యం చేస్తోంది
లాస్యం చేస్తోంది

అవినీతి 'అవి'నీతి 'అ'వినీతి అవని నీతిగా తాండవిస్తోంది
తాండవం చేస్తోంది

ఇక హింస సంహిచక సహించలేక కించలేక సంకోచం లేక అంతట పర్యటిస్తోంది
పరివ్రాజకత్వం చేస్తోంది.

మృగత్వం మృగ్యం కాక ఎక్కడపడితే అక్కడ
అమృగ్యం ఔతోంది - సాక్షాత్కరిస్తోంది

రాక్షసత్వం అక్షరాస్యత్వం క్షరాస్యత్వం క్రూరత్వం
అక్రూరంగా సాక్షరంగా సరసంగా ఎలాగో మఱి కలిసిపోతున్నాయి

పాశ్చాత్త్యం ఆక్రమించడానికి క్రమించడానికి అక్రమించడానికి విక్రమించడానికి
పాశ్చాత్త్యం వహించడం లేదు-పురోభాగిత్వాన్ని పౌరోహిత్యాన్ని నిర్వర్తిస్తోంది.

ఎన్నికలు ఎన్నికలలో ఎన్నికలలలో ఎన్ని మత్తులలో ఎన్ని పెత్తనాలలలో
ఎన్ని ఓట్లలో ఎన్ని తిట్లలో ఎన్ని అవస్థలు పడుతున్నాయో

మనాశ్రీ! మీ రాతలు తలరాతలు, రుచులు నెత్తురుచుక్కలు కలలు కలతలు, నరాలు నాలుకలు, శ్వాసలు సమరాలు. మురికి, దోపిడీలు, సమ్మేళనం పొందిన ఋతువులుగా ఈ కవితలలో కలిసి విహరిస్తున్నాయి!

యువజాతికి స్వకామం స్వకామిత స్వఉత్తీర్ణత! తనపయనం స్వప్రయాణం తప్ప ధర్మం జ్ఞానం సమాజం భారతం మహాభారతం ఎటుపోతేనేం? ఏమయితేనేం?

అయినా - "భవత్ ప్రయత్నః సఫలోభవతు"

మీ ప్రయత్నం ఆరాటం కోలాహలం కోలాటం యువత స్వీకరించాలి! నడవాలి! సాగాలి! పరుగు తీయాలి! సఫలం కావాలి!

మీ మాటలతో యువత బాటపట్టి ముందుకు పరుగుపెట్టాలి. కలలు క్రియాశీలాలు కావాలి!

ఆ సమయం చేరువులోనే ఉంది...

విజయో స్తు.

భవదీయ

ప్రభాకర శర్మ,

దోర్బల ప్రభాకరశర్మ

సంస్కృత ద్విశతావధాని, విశ్రాంత ప్రధానాచార్యులు

ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం, కొవ్వూరు.



## ఉన్నమాట

'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలన్న'మాటకి కట్టుబడి ఉందేమో ఈ ప్రపంచం. కనీసం అక్షర సంబంధాన్ని ఏర్పరచాలన్నది 'మనాశ్రీ' ఉద్దేశ్యం. 'మనాశ్రీ' మనలోవాడు మన అంతరంగం, మన సంస్కృతి, మనం రోజూ చూసే ప్రపంచాన్ని మనముందుంచాలన్న కనీస ప్రయత్నం 'మనాశ్రీ'ది. మనలోని ఆశల్నీ, ఆవేశాల్ని, ఉద్రేకాల్ని, ఉత్పాతాల్నీ, ఉప్పెనల్నీ, కష్టాలనీ, కన్నీళ్ళనీ తాను అనుభవించి వాటి శక్తిని అక్షరాల్లో నింపుకొన్నాడు. తనది మానవతా కవిత్వం, ఇది జీవితంలోని అన్ని వంకర సన్నివేశాల్నీ ఖండించింది, మనిషిలోని మానవత్వాన్ని ప్రశ్నించే అన్ని మార్పుల్నీ నిర్దాక్షిణ్యంగా తెగ నరికింది. తాను ఫీలయ్యే ప్రతి విషయాన్నీ కవితీకరించాడు. మనిషిలోని ఉండకూడని ప్రతి లక్షణాణ్ణీ తన కవితల్లో నిక్షిప్తంచేసి ఆ నిధిని నవీనసమాజం అభ్యున్నతికి ఉపయోగపడాలని, తాను గంజి తాగైనా మనకు పంచభక్ష్య పరమాన్నాలని వడ్డిస్తున్నాడు.

నేను తెలుగు విశ్వవిద్యాలయంలో తెలుగుసాహిత్యాన్ని మథిస్తున్నపుడు ఎంతోమంది పరిపుష్టం చేసిన కవిత్వాన్ని, కన్నీళ్ళనీ, కష్టాల్నీ, కపటాలనీ కన్నాను. వారి కవితామృతాలు నా చేత విశ్లేషణ చేయించుకొని తన్మయత్వం చెందేవారు - నేను ఆ సమయంలో జీవితంలోని మధురానుభూతుల్ని గుర్తుచేసుకొనేవాణ్ణి, ఎంత మంది నన్ను ముందుమాట రాయమన్నా నేను ససేమిరా అన్నా, కానీ 'మనాశ్రీ'లోని కమిట్‌మెంట్, ఆక్రోశం, మనోదుర్గంధాల్ని బహిర్గతం చేసేతీరు, నన్ను మంత్ర ముగ్దుణ్ణి చేసింది. శ్రీశ్రీలోని ఆవేశాన్ని ఆరుద్ర ఆర్ద్రతనీ, నాయని సున్నితత్వాన్ని, అజంతా అంబరాన్నీ ఒకేసారి గుర్తుచేసాడు. మొదట్లో ఈ కుర్రవాడు బక్కపలచగా ఉన్నాడు ఎలా! అనుకున్నాను. కానీ ఆయన కలానికి ఇంతశక్తి దాగుందని అది వేగాన్ని పెంచుకొని మనోపొరల్లో నిక్షిప్తమయ్యే కుళ్ళును కడిగే శక్తిలా ఉంటుందని చూస్తున్నాను. తాను కవితల్లో ఎన్నో సంగతులని ప్రస్తావించాడు ఎన్నికలనీ, ఉగాదినీ, ఎయిడ్స్‌నీ, మురికినీ, సమాజాన్ని ఇలా అన్నింటినీ స్పృశించడం చేసాడు. ఈ పుస్తకాన్ని చదివినతరువాత మీలో ఖచ్చితంగా అంతర్మథనం మొదలవుతుంది. అపుడు మీరు ఇతరులతో దీన్ని గూర్చి చర్చించండి. అంతేగానీ మౌనంగా నిద్రపోవద్దు.

ఈ పుస్తకం ద్వారా మీలో సరిక్రొత్త ఆలోచనలు రేగితే అదిచాలు, కవి జన్మ సార్థకమైనట్లే....

*సర్వేజనాః సుఖినో భవంతు !*

సదా........

మీ....

కైలా విజయమోహన్‌కుమార్
ఎం.బి.ఎ, ఎం.ఎ., ఎం.ఫిల్., (పిహెచ్.డి.)
ఆడిట్ ఆఫీసర్, జిల్లాపరిషత్, ఏలూరు, ప॥గో॥జిల్లా.

# జీవన సమరం

ఆంక్షలు ఎన్ని వున్నా మారదు గమ్యం
తప్పని తెలిసినా తప్పదు జీవనసమరం
నిత్యం రైలులో అమ్మకాల కోలాటం
తప్పదు ప్రమాదాలతో పరిహాసం
గుప్పెడు మెతుకుల కోసం ఆరాటం
అనునిత్యం మృత్యువుతో పోరాటం
రెక్కాడితే గాని డొక్కాడదు
రెక్క జారిందా అక్కున చేర్చుకుంటుంది అవిటితనం
బేరం దొరికిందా తీరుతుంది ఆకలి,
లేకపోతే దొరుకుతుంది మృత్యువు కౌగిలి
రైలు ఎంత దూరం ఎలా పోతుందో
మా జీవితం ఏ తీరాన ఆగిపోతుందో
అంతు పట్టని మా తలరాత
దేవుడు వ్రాసిన నుదుటిగీత

---

'ఆంధ్రప్రభ'లో ప్రచురితం *(ది. 28-2-2000)*

# మృగం

నేను మనిషిని
మాటలు నేర్చిన వాడిని
మొహమాటం లేని వాడిని
మోసం నా మార్గం
రోసం నా ఆయుధం
కత్తులతో ఆడుకుంటా
ప్రాణాలతో చెలగాటాలాడతా
మాటలు నేర్చిన మృగాన్ని
నా మాటలలో తీయదనం
నా మనసులో చేదుగుణం
అక్రమార్జన నా అభిమతం
మనస్సు లేని రాయిని
నా అణువణువూ కర్కశత్వం
నరనరాన విషం
నన్ను కాటేసిన నల్లత్రాచుకూ తప్పదు మరణం
నేను మనిషిని మనిషిలోని మృగాన్ని

---

**'ఆంధ్రజ్యోతి' వీక్లిలో ప్రచురితం *(ది. 29-10-99)***

# సమాజమా! నీ పయనమెటు !!

లోకం కొత్తపుంతలు తొక్కుతోంది
ఏమైందో ఏమో? ఏవో కొత్త కొత్త వింతలు
అర్థంకాని లక్ష్యంకేసి, చేరలేని గమ్యంవైపు దూసుకుపోతోంది
ఫారిన్ పెర్ఫ్యూమ్‌ల మోజులో మన నవ్య సమాజం
తరాలు మారినా ఋణాలు తీరడం లేదు
నయవంచకుల ఆగడాలకు అడ్డేలేదు
నాగరికత అణగారిపోయింది... ఫరవాలేదులే!
పాశ్చాత్య పోకడ ప్రజ్వరిల్లుతోంది
'ఇంటర్‌నెట్‌లో మేరేజ్‌లింక్స్
ఈ-మెయిల్‌లో ఇల్లీగల్ కాంటాక్ట్స్'
టెక్నాలజీ డెవలప్ అయ్యిందిగా! అందుకేనేమో!
ప్లాస్టిక్ నవ్వుల పలకరింపులు, చిరునవ్వుల చిలకరింపులు
అంతరించాయో, ఏమో? ఆత్మీయతానురాగాలు
బడాబాబుల జేబులు దండిగా నిండుతున్నాయి
అమాయకుల అస్థికలు దివాళా బ్యాంకు లాకర్లలో
భద్రమవుతున్నాయి.
స్త్రీల మనోగతాలు మారుతున్నాయి
అబలల ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి
యువతలో చైతన్యం పెరిగింది... అందుకే మరి...
కొంతమంది కన్నెలు సైతం కలియుగ కుంతులవుతున్నారు
అంతులేని కథకు అంతం ఎక్కడ? అర్థం లేని పోకడతో
రొటేషనయ్యే నవీన సమాజమా? నీ పయనమెటు.....?

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం *(ది. 25-5-2004)*

# నరం లేక ..

సృష్టికర్తచే ఊపిరిలూదుకుంది
చిరునవ్వు చిందిస్తుంది, చికాకు తెప్పిస్తుంది
అమోఘమైన వాక్‌చాతుర్యంతో చిక్కుల్లో పడేస్తుంది
నరం లేక మాటల మార్పిడితో లాస్యం చేస్తుంది
పదమాధుర్యంతో మంచిని సైతం తుత్తునియలుగా మలుస్తుంది
నిజం అంతరాత్మకు తెలిసినా నిజాన్ని అబద్ధంగా
అబద్ధాన్ని నిజంగా హేతుబద్ధంగా తర్కించగలదు
నీతి, నిజాయితీని గొప్పగా చెప్పినా
అవినీతిని అందలం ఎక్కించినా దానికే చెల్లు
బిచ్చగాడిని బిల్‌గేట్ అని చెప్పగలదు
బిన్ లాడెన్‌ను మహాత్ముడని నిరూపించగలదు
న్యాయాన్ని అన్యాయంగా చిత్రీకరించగలదు
ధర్మరాజు చేత అబద్ధాన్ని, మేధావి చేత తప్పును పలికించగలదు
ఎన్నాళ్ళిలా? నీ మనసు మారేదెలా!
నరం లేని నాలుకా ఇక ఆపవా నీ నట విన్యాసం
మంచి చెప్పేది నువ్వే, చెడు మాట్లేడేది నువ్వే
మాట్లాడేది నువ్వే అయినా నీ చేత చెప్పించేది మనసు
అందుకే ప్రార్థిస్తున్నా నీలో మార్పుకోసం
అణగారుతున్న మానవతావిలువల రక్షణకోసం

---

*ది. 01-01-08*

# చెదిరిన కలొ

కలలో అప్సరస కనిపించింది
కోరిన వరాలను ఇస్తానంది
నాతో కాపురం వుంటానంది
కంటికి రెప్పలా చూస్తానంది
చెంతకు చేర్చుకుని ఓదార్చింది
కల చెదిరింది
కూని రాగాలతో చిన్నోడు
చీమిడిముక్కుతో పెద్దోడు
చిక్కు సమస్యలతో ఇల్లాలు
ప్రతిరోజు జీవన్మరణం
బడుగువర్గాల బాధలకు అంతేలేదు
చెదిరిన కల ఇక రానే రాదు

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం *(ది. 21-1-2000)*

# మసిబారిన జీవితం

మేల్కొన్నాడు మనిషిలోని మృగం
కామోద్రేకంతో కళ్ళుమూసుకున్నాయి
ఒంటరిగా వెళుతున్న మగువ జీవితంపై
మాయని మసిపూసాడు
మసక బారిన 'చిమ్ని' ఆమె జీవితం అయితే
ఆనందడోలిక ఆ కామాంధుని జీవితం
ఆమె మనసు మూగబోయింది
జీవితం ప్రశ్నార్థకమయింది
న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.
ప్రశ్నల వర్షానికి తన జీవితమే ప్రశ్నార్థకంగా మారింది
మహిళా సంఘాలు మంత్రదండాలు చేపట్టినా
ఆమె నలుముకున్న చీకట్లు ఆకాశానికి ఎగిసాయి
కామాంధుల కాలానికి ఫుల్‌స్టాపు పెట్టేదాకా
ప్రతీ స్త్రీ ఒక కాళీమాత కావాలి
మసిబారిన జీవితానికి కాంతిని తేవాలి

---

'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితం *(దీ. 21-01-2000)*

## ఉగాదికి న్యూ సెన్స్ (ఉగాదికి కొత్త అర్థం)

తెలుగువారి చిరునవ్వుల సవ్వడి
హృదయాలను మీటే ఆనందరవళి
వచ్చేసిందిదిగో పార్థివ ఉగాది
ఆనాటి ఉగాది
కోయిలమ్మ పాటలు, మరుమల్లెల గుబాళింపులు
మావి చిగురు పలకరింపులు మనసులను తాకితే
మరి ఈనాడో
కలుషితమైన గాలితో, మలినమైన మనసులతో
ప్లాస్టిక్ పూల పరిమళంతో వెలవెలపోతోంది
నాడు సాహిత్య సౌరభాలకేళి
ఈనాడు వెర్రితలలు వేస్తున్న చిత్రాల రంగేళి
ఆనాడు వన్నె తరగని పరికిణీ ఓణి
నేడు తళుకు బెళుకుల గాగ్రా చోళి
తేనెలూరే తెలుగంటే కలుగుతోంది వెటకారం
పైపై వన్నెల ఆంగ్లమంటే పెరుగుతోంది మమకారం
పాదాభివందనాల కాలం చెల్లింది
హాయ్, హలోల పైత్యం పెచ్చుమీరింది
పాశ్చాత్యపోకడల దుర్గంధం, వెల్లివిరుస్తోంది
కుంకుళ్ళ కాలం కాదిది, షాంపు, షాంపైన్లు పొంగిపొర్లే
ప్రవాహమిది
తీపి, పులుపుల షడ్రుచులు కావివి
ఎసెన్సుల టేస్టుతో న్యూ"సెన్సు"ల ఒరవడికి శ్రీకారమిది
ఏటేటా రంగులు మారుతున్న వసంతమా!
ఇకనైనా ఆలపించవా తెలుగుతనాల పల్లవి.

---

*'ఈనాడు' ఉగాది కవితల పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన కవిత*
*(ది. 08-04-2005)*

# నెత్తురుచుక్క

ఆ కళ్ళు లేత చిగుళ్ళను చూస్తున్నాయి తప్ప
క్షణంలో దరిచేరే కత్తి కరకు దనాన్ని ఊహించడం లేదు
ఆమోము
అలంకరింపబడిన మేను చూసి పులకరించి పోతోందే కాని
కబంధ హస్తాలతో అక్కున చేర్చుకొనే
మృత్యువును ఆకళింపచేసుకోకున్నది.
సంబరాల సంగ్రామంలో అంబరానికెగసిన ఆనందంలో
మెడ ముందుకు లాగేస్తే అడుగెనకేస్తోందే తప్ప
దురాచారపు నీడలో దుర్మార్గుల కర్కశత్వానికి
శకలాలు కాబోతోందని గ్రహించలేకున్నది.
మూఢనమ్మకాల ముసుగులో, కరుడు కట్టిన కర్కశత్వానికి
సాక్షీభూతంగా వెచ్చగా పైకెగసి ధరిత్రిని చేరుకొన్నది.
ఓ మూగజీవి నెత్తుటి చుక్క.

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం - *2004*

# షడ్రుచుల సమ్మేళనం

ఋతువుల రాణి వసంతబోణి
నీ కాళ్ళ పారాణి చిగురాకుల కరణి
భీష్మళ్ళా భీష్మించిన ఓ గ్రీష్మమా!
నీ తాపానికి ఔషధం ఈ నూతన సంవత్సరం
అందుకే ఈసారైనా కలిగించు మాకు ఉపశమనం
కాలానికి కాలంగా, పుడమితల్లి ఒడలెల్ల
తడపడానికి బిడియపడక, బుడి బుడి నడకలు మాని
వేగంగా అతివేగంగా రావమ్మా, రావమ్మా మా మనుసుల్ని
పులకరింపజేసే వర్షఋతువా
కసరత్తులు లేకుండా నేనంటే నేనంటూ
వచ్చిపోతూ వుంటాయి ఈ శరత్తులు
శరత్తులో స్వైర విహారం చేస్తుంటే
కోతకోయని మనోగాయాలకు మరమ్మత్తుతో పనిలేదు
ఈ శరత్తుకు సాటిరాదు ఏ షరబత్తు
సామంతులు లేని హేమంతం, ఎంతటివారినైనా వణికించే ధీరత్వం
లోకాన్ని ఒణికిస్తుంది, హు, హూ అని అనిపిస్తుంది
అదే అదే హేమంతం
శిరసు వంచి చిరునవ్వులతో పౌష్యలక్ష్మి చిందులాడుతుంటే,
సమశీతలంగా, మసకమసక చీకట్లో
గుసగుసల సవ్వడితో మిసమిసలాడే పసందైన పూదోటలతో
వెల్లివిరిసి ఆహ్వానిస్తుంది శిశిరఋతువు
ఆరు ఋతువుల మేళవింపు, షడ్రుచుల గుబాళింపు
అదే అదే నూతన సంవత్సరం

---

'ఉగాది కవిసమ్మేళనం'లో ఆహుతుల ప్రశంసలందుకుంది - *2004*

# జీవనకాలం

ఆశలు రేపిన ఆకారం
మైమరిపించిన దరహాసం
చేజిక్కిన అవకాశం
దరిచేర్చిన తమకం
బుసలు కొట్టిన కామం
మెలికలు తిరిగిన శరీరం
తాత్కాలిక ఆనందం
తెచ్చింది అనారోగ్యం
ఆగదు అంతటితో ఆ రోగం
చూపుతుంది అమాయకులపై ప్రభావం
అదే 'ఎయిడ్స్' భూతం
సంచరించు తెలివిగా
తరిమికొట్టు ఎయిడ్స్‌ను
గడుపు ఆనందమయ జీవితాన్ని
పెంచుకో జీవన కాలాన్ని

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం *(22-1-2000)*

# ఓ లౌక్యపు మనిషీ జాగ్రత్త

అందితే జుట్టు పట్టుకుంటావు
అందకపోతే కాళ్ళు పట్టుకుంటావు
ఎదురుగా పొగుడుతావు
చాటుగా తిడతావు
నీకు అవసరం లేని వారితో
నాకు అధికారం వుందని గద్దించి డబ్బు గుంజుతావు
నీ గత మెరుగని వారితో
నేనే గొప్ప అని చెప్పి ఇష్టమొచ్చిన రీతిన వంచనచేస్తావు
నీకు అవసరమయిన వారిని తలవంచి స్తుతిస్తావు
సిగ్గు వదిలేస్తావు, కోపం విడనాడతావు.
ధనం నీ ప్రాణం, వంచన నీ ఊపిరి
ఓ లౌక్యపు మనిషీ అన్నీ నీ రోజులు కావు
నీ జీవితం ఒక బుద్బుదం
నిజం నిలదీస్తే నీవు అంతం
అందుకని గురుతెరిగి మసులుకో నిరంతరం

---

*'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం (ది. 26-6-99)*

# మధ్యతరగతి మహాభారతం

ఆకలి తీర్చని ఆహారం
ఆరారగా టీ చుక్కలు
ఆగని సిగరెట్టు పొగలు
అరిగిన చెప్పులు, డొక్కు సైకిలు
వయసొచ్చిన ఆడపిల్లలు
ఇంటినిండా రోగాలు
చిరుగుల చీరతో ఇల్లాలు
చాలీచాలని జీతం
మోయలేని సంసార భారం
అప్పు చేయాలంటే భయం
అడుక్కోవాలంటే అభిమానం
బతకాలని ఆరాటం
బతుకు తెరువు కోసం పోరాటం
వెరసి సగటు మనిషి జీవితం
ఇదే మధ్యతరగతి మహాభారతం

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం - *24-1-2000*

# మారని తలరాతలు

శతాబ్దాలు మారినా మారని తలరాతలు
మానవతను మంటగలుపు మారణహోమాలు
ఎందరో మహాత్ముల ఆత్మార్పణ ఫలితం
ఏమైందో ఏమో? అంతా నరమేధం
నెత్తురు చిమ్మిన చేతులు, కత్తులు, కటారులు
కత్తులతో కుత్తుకలు కోసే రాజకీయవాదులు
ఆగదా ఈ సమరం
వేళ్లూనిన అవినీతా మనం సాధించిన ప్రగతి?
జాతి వైషమ్యాలేనా జాతికి పురోగతి
త్యాగధనుల ఆశయాలకు బహుమతా ఈ దుర్గతి
కళంకం లేని ప్రజాస్వామ్యానికి పట్టిందా అధోగతి
మళ్ళీ మనం ఎప్పుడు సాధించేది పురోగతి
నిస్వార్థ పరిపాలన వచ్చే రోజేది.
కులరక్కసి పిశాచాలు మాయమయ్యేది ఎప్పుడు?
మనిషి మారేది ఏనాడు?

---

'జనబలం' మాసపత్రికలో ప్రచురితం

# ఆ రోజు రాత్రి

ఆనందం విరిసిన ఆ క్షణం.... అంతలో....
మతోన్మాదం కురిపించిన ఆగ్రహం
ఛిద్రమైన మనసులు, వ్యర్ధమైన బతుకులు
రక్తపుటేరుల రాదారి, వ్యధాభరిత ఎడారి
ఎన్నో కుటుంబాలలో వాడిన సుమాలు,
దారుణానికి సాక్షిగా మిగిలిన జీవచ్ఛవాలు
హృదయం తల్లడిల్లె, మనసుమూగబోయె
పదాల కదలికలేని నా కలం
నా మదిలో జాలు వారిన కలకలం
నా హృదయాంతరాలలో విరిసిన ఉద్వేగం
మత ఛాందసులపై కలిగిన ఉద్రేకం
సాయానికి నోచుకోని క్షతగ్రాతుల ఆక్రోశం
స్వార్ధపూరిత జనచైతన్యానికి సాక్షీభూతం
సాధించిన ప్రగతి ఏదీ? ఇదేనా బాపూజీ కలలుగన్న జగతి

---

**ది. 25-12-2007**

# ఎన్నికల గలాటా

నాటుసారాతో ముడిపడింది ఓట్ల పహారా
నోటిస్తే పడతాయి ఓట్లు, పడకపోతే వుంటాయి నాయకుల పాట్లు
పందాలు కాస్తారు హుషారుగా
ఓడితే మిగులుతారు గోచీతో బేజారుగా
భార్యాభర్తల పోర్లుగా వుంటాయి
నాయకుల రణరంగాల జోర్లు
ఇప్పటిదాకా జరిగింది కార్గిల్ యుద్ధం
ఇకనుండి మొదలవుతుంది నోట్లతో ఓట్ల యుద్ధం
స్వీట్స్ కోసం చిన్నపిల్లల పోట్లాటలు
సీట్ల కోసం నాయకుల కుమ్ములాటలు
లెక్కింపు అయ్యేదాకా నాయకుల గుండె బేజారు
అదే ఎన్నికల మాయాబజారు!

---

'ఆంధ్రభూమి' దినపత్రికలో ప్రచురితం *(ది. 12-08-99)*

# కొత్తకోణం

ఉరకలు వేసే వయస్సులో ఊళ్లెన్నో ఏలా
ఉడుకురక్తంతో చిరుద్యోగులపై చిందులు వేసా
లంచాలు దండీగా తీసుకున్నా,
ఆహారం అతిగా తిన్నా,
కాని పనులు ఇంకెన్నో చేశా,
సరసుడు అనిపించుకున్నా
వయస్సు ఉరకలు తగ్గాయి, వృద్ధాప్యం ఆవహించింది.
అనారోగ్యం వరించింది,
సరసం లేచిపోయింది,
నీరసం కౌగలించుకుంది
దారిద్ర్యం తాండవించింది
బయటికి బింకం, లోపల భయం
వగచి ఏమిటి లాభం?
ఉరకలు వేసిన నా వయస్సు
నా మనసులో ఆవిష్కరించింది ఓ కొత్తకోణం

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం *(ది. 26-6-99)*

# ఎన్నికల సంరంభం

నాయకులకు అగ్నిపరీక్ష
ఓటర్లకు విషమపరీక్ష
ఓట్ల కోసం వాగ్దానాలిస్తారు
ఓటేసాక ముఖం చాటేస్తారు
ఇంటికి వచ్చి భాయి, భాయి అంటారు
ఎన్నికలయ్యాక పో, పోవయ్యా అంటారు
ఎంత కాలముంటుందో తెలియని పార్టీల పరిస్థితి
అదే ఓటర్ల అయోమయస్థితి
దండాలు బాగా పెడతారు
ఓట్లు బాగా దండుకుంటారు
ఐదేండ్లకు ఒకసారి వచ్చే 'చిత్రం'
ఏటేటా రావడం విచిత్రం
అదే ఎన్నికల సంరంభం

---

*'ఆంధ్రభూమి' దినపత్రికలో ప్రచురితం (ది. 11-08-99)*

# నిలువు దోపిడీ

ధనికులచే పేదల దోపిడీ - దొంగలచే దొరల దోపిడీ
అధికారులచే చిరుద్యోగుల దోపిడీ - దళారులచే రైతుల దోపిడీ
బలవంతులచే బలహీనుల దోపిడీ - చట్టం చేతిలో న్యాయం దోపిడీ
ఉద్యోగస్తుల చేతిలో ఉద్యోగస్తులే దోపిడీ
దేవుడు పేరుతో దోపిడీ - భగవంతుని సన్నిధిలోనూ దోపిడీ
దోపిడీదారుల చేతిలో భగవంతుడే దోపిడీ
ప్రజాసేవ పేరుతో ప్రజాస్వామ్యం దోపిడీ
అసమానతలకు మారుపేరు దోపిడీ
ఆరని అగ్ని గోళం ఈ దోపిడీ
ఎదిరిస్తే మట్టి కరిపిస్తానంటోంది దోపిడీ

---

*'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం (**ది. 19-11-1999**)*

శుభాకాంక్షలతో...

**కొవ్వూరు డివిజన్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్**

# తుదిశ్వాస

ఎవరికోసమో ఆ ఎదురుచూపులు
ఎందుకోసమో ఆ వెతుకులాటలు
ఆత్మీయత కోసం ఆరాటం
అనురాగం కోసం పోరాటం
కాంతి విహీనమైన కళ్ళు
అసంతృప్తి పొరలు కమ్మిన మోము
నిగనిగలాడే తెల్లని కురులు
ఉదరభాగాన్ని అతుక్కుని ఉన్న పేగులు
ముడతలు పడిన మేను
రక్త సంబంధం కోసం ఆమె ఆశ,
ఎదురు చూస్తోంది ప్రతీ శ్వాస
తరాల అంతరం ఆమెకు తెచ్చింది విభేదం
నవమాసాలు మోసిన ఆమె పుత్రుడు
పతియే ప్రత్యక్షదైవమనే అతని పత్ని
పల్లేరుకాయలపాన్పుపై జిల్లేడు పాల అభిషేకం చేస్తుంటే
ఆ మాతృత్వపు మధురానుభూతులను ఆస్వాదించే శక్తి లేక
నిలబడింది ఆ మాతృమూర్తి నడిరోడ్డుపై
అయినా ఏదో ఆశతో ఎదురుచూస్తూ విడిచింది తుదిశ్వాస

---

*ది. 12-6-2000*

# యువతా మేలుకో

ఉరకలు వేస్తున్న ఉత్సాహం
కట్టలు తెంచుకున్న ఆవేశం
పడుతోంది పెడదారిన ఈనాడు
వారించలేని తల్లిదండ్రులు
అడ్డుకోలేని సమాజం
వెర్రితలలు వేస్తున్న ఫ్రెండ్‌షిప్స్
డబుల్‌మీనింగ్ డైలాగ్స్
రోడ్డు రోమియోల టీజింగ్స్
పొడుస్తున్నాయి యువతలో తూట్లు
మత్తుమందులకు లోనై జోగుతున్న యువతా
మేలుకో నీదే ఈ భవిష్యద్విశ్వం
తెలిసీ తెలియని వయస్సులో
ఎదిగీ ఎదగని మనస్సుతో
దరికి రానీయకు సోమరితనాన్ని
తెలుసుకో స్వయం ఉపాధి పథకాల్ని
నిరూపించుకో నీలో ఉన్న సత్తాను
తీర్చిదిద్దు విశ్వాన్ని సమరానికి దూరంగా
చాటి చెప్పు మానవత్వమే మతమని
ఎగురవేయి శాంతి బావుటాని
యువతా మేలుకో
స్వశక్తిని నమ్ముకో
ఆత్మవిశ్వాసాన్ని పెంచుకో

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం *(ది. 16-4-2003)*

# ఆరణ్యరోదన

భానుడు విశ్రమించువేళ
దారిపక్క, పేవ్‌మెంట్ మీద
పడుకొన్నాడొక బడుగుజీవి
మూలుగుతూ, ముక్కుతూ
శీతగాలికి తాళలేక
ప్రేతకళ కొట్టొచ్చే మొహం, లోనికి చొచ్చుకుపోయిన ప్రేగులు
కాంతి లేని కళ్ళు, శవంకన్నా హీనంగా
పరున్నాడు ఆకలికి తట్టుకోలేక
అడుక్కునే శక్తి లేదు, కష్టపడే ఓపిక లేదు
జాలి చూపే నాథుడు లేడు
శక్తి లేక ముక్తి లేక భుక్తికోసం, తృప్తికోసం
కదల లేని దేహంతో తెగిన గాలిపటం వలె వున్నాడు
రోడ్డుమీద రాకెట్ సమూహంలా దూసుకుపోయే ప్రజ
సిగ్గులేక, ఎగ్గులేక, జాలిచూపక, బాధకలుగక
ఆ నిర్భాగ్యుని రోదనను వెక్కిరిస్తూ, వెర్రిచూపు చూస్తూ
ఆనందిస్తూ, అవహేళన చేస్తూ ముందుకు సాగిపోతోంది
వింత వింతగా...
ఎండకు ఎండి, వానకు తడిసి
దిక్కులేక, మొక్కులేక ఆ దీనుడు, తనువు చాలిస్తే
ఆ పాపం ఎవ్వరిదని ప్రశ్నిస్తూ చిరుగాలి తల్లడిల్లె...

---

*ది. 23-1-2000*

# మురికి

ఇదో మహాయజ్ఞం - ఓటర్లకు నాయకులకు మధ్య మనోయజ్ఞం
నాటుసారా ఆజ్యమైతే - పచ్చనోటు ప్రసాదం
నాయకుడే దేవుడు - ఆ దేవుడికి పరిహారమైన ఆహారం ఓటు
ఓటరు ఆనందపడ్డాడు - అన్నం పెడతానని
అక్షయపాత్ర చూపెట్టిన నాయకుడ్ని చూసి
నాయకుడు బాధపడ్డాడు - ఎప్పుడో జరిగిన తుఫాను నష్టానికి
మీరు బాధపడే పనే లేకుండా చేస్తానన్నాడు
ఐదేళ్ళు గడచాయి ఊరంతా సగానికి పైగా ఖాళీ
నాయకుడు మళ్ళీ వచ్చాడు - చెయ్యటానికి
ఏమీ మిగల్లేదని వెళ్ళిపోయాడు
గడచిన ఎన్నికల్లో నేనేమీ చేయలేకపోయానని
నీ గోచీ బదులు గళ్ళ పంచీ ఇస్తానన్నాడొక దొర
తరువాత తెలిసింది ఓటుతోపాటు ఉన్న గోచీ కూడా మాయమైందని.
పూరిపాకలొద్దు పక్కా ఇళ్ళు నిర్మిస్తాం అన్నాడింకో దొర
ఐదేళ్ళు గడిచినా బక్కబతుకులు మాత్రం
కొత్తగా వేసిన రోడ్లపై గతుకుల్లా వెక్కిరిస్తున్నాయి
మళ్ళీ ఎన్నికలొచ్చాయి తెల్లడ్రస్సులేసుకున్న బడాబాబులు
బక్కమనుషులను అక్కున చేర్చుకుని కొత్త ఆశలపందిరిలో
ఓలలాడించారు.
నిస్సహాయంగా ఓ బక్క ప్రాణి నిట్టూర్చింది
బట్టలు బాగున్నాయి కాని మనసులోనే మురికి ఉందని
ఇలా కాదు నీ మురికిని ఓటుతోనే వదులుస్తానని ప్రతిన పూనింది

---

*ది. 6-4-2005*

# రైతన్నా ! ఓ రైతన్నా !

పచ్చని పైరులు
కలిగించేను రైతన్నకు సిరులు
దిగుబడిలేని నారుమడులు
మిగిల్చాయి ఎన్నో అప్పులు
అయ్యింది బతుకు భారం
కలిగింది జీవితం అంటే ద్వేషం
రగిల్చింది మదిలో ఆవేశం
ఆవహించింది అజ్ఞానపు తిమిరం
అన్నదాత ఆత్మహత్యకు ఉపక్రమణం
ప్రతి ఒక్కరిలో నింపింది విషాదం
రెక్కలు ముక్కలు చేసుకునే ఓ రైతన్నా!
నీవుంటే చాలు పచ్చడిమెతుకులైనా
అవే నీ కుటుంబానికి
పంచభక్ష్య పరమాన్నాలు
ప్రభుత్వం ఎంతసాయం చేసినా
నీవు లేని లోటు
నీ కుటుంబానికి చేటు
నీ భుక్తి గడిస్తేనే మాకు తృప్తి
అందుకే ఓ రైతన్నా!
ఆత్మహత్య కాకూడదు పరిష్కారం
ఆత్మవిశ్వాసంతో, పచ్చని పైరుల కళకళతో
ముందుకు సాగుటయే మాకు ఆనందం
అదే దేశానికి అసలైన సౌభాగ్యం

---

'సంధ్యాజ్యోతి' సాయంకాల దినపత్రికలో ప్రచురితం *(ది. 28-1-2004)*

# మేలుకొలుపు

చేయిచేయి కలుపు
ఆచరణకు అది మొదటి మెట్టు
ప్రతి ఇంటా ఒక మొక్క నాటు
ఆ ఆదర్శం.... పదిమందికి మేలుకొలుపు
పరిశుభ్రతకు పరిశ్రమించు
ఇదే సమయం... ఇక ఉపక్రమించు
భావితరాలకు బాటలు వేయి
చల్లగాలులకు తలుపు తీయి.... అప్పుడే
ప్రతి ఒక్కరిలో ఉదయిస్తుంది ఉషస్సు
చైతన్య స్ఫూర్తితో వస్తుంది....
వాడవాడలా కొత్త తేజస్సు

---

*'ఈనాడు' అవగాహన సదస్సులో మంత్రులను, ప్రముఖులను ఆకట్టుకుని*
*'ఈనాడు' దినపత్రికలో ప్రచురితం (ది. 12-10-2002)*
*కొద్దిపాటి సవరణతో..*

# ముగింపు

క్రొంగొత్త ఆశల పల్లవి
ఆరని కాళ్ళ పారాణి
రగిలిన అగ్నిజ్వాల
నింగికెగిసిన ఆర్తనాదపు వెల్లువ
ఓ మగువ వేదన
ఓ కడుపు తీపి ఆక్రందన
మారని మనోగాయం
మూడునాళ్ళ ముచ్చట బంధం
మారుతున్న కాలానికి ప్రతిబంధకం
ఊరేగే ఊహలు
అందని అంబరంతో ఊసులాడే ముచ్చట్లు
మానవీయతను ప్రశ్నించే అగచాట్లు
వివాహబంధం మారిన నాగరికతకు సవాలు
వరకట్న వేధింపు, అత్తగారి సాధింపు,
ఆడపడుచు బాధింపు, భర్త చేతిలో ముగింపు

---

*ది. 6-1-2008*




ఆయన రాసిన మాటలు..

# పన్నీటి పూదోటలు

## మరో పార్శ్వం... సామాజిక చైతన్యం

**ఆయనో యువ కవి. పేరు మద్దూరి నాగాదిత్య శ్రీనివాస్. కలం పేరు మనాశ్రీ. కథలు, కవితలే కాదండోయ్.. సన్మాన పత్రాలు రాయడంలోనూ సిద్ధహస్తుడాయన. ఏంటీ అది ఆయన వృత్తనుకుంటున్నారా! కాదండీ.. అదాయన ప్రవృత్తి.. మరి వృత్తి..? జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యాలయంలో టైపిస్ట్.**

-న్యూస్‌టుడే, కొవ్వూరు



జ్ఞాపిక అందజేస్తున్న సినీనటుడు శ్రీకాంత్ (పాతచిత్రం)

ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సాంస్కృతిక కార్యకలాపాల్లోనూ పాలుపంచుకుంటున్నారు. కొవ్వూరు, చాగల్లు మండలాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు తన భుజంపై వేసుకుంటారు. ఎంతో ఘనంగా జరిగే చాగల్లు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే సినీ నటులు, దర్శకులకు సన్మాన పత్రాలు రాయడమే కాదు... అక్కడి కార్యక్రమాల నిర్వహణలోనూ ముందుంటారు. వందకు పైగా సన్మాన పత్రాలు రాసిన ఘనత మనాశ్రీది.

### పిల్లలకు చేయూత

బాల కార్మిక వ్యవస్థ, ఎయిడ్స్ వంటి సమస్యలపై నాటికలు రచించి, వాటిని పాఠశాల పిల్లలతో ప్రదర్శింపజేసి అధికారుల మన్ననలూ పొందారు. తండ్రి మరణిస్తే 19వ ఏటనే ఉద్యోగం పొందిన ఆయనకు పేద బాలల కష్టసుఖాలూ తెలుసు. అందుకే ఆయన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం తన శక్తికి తగ్గట్టుగా కొంతమంది పేద విద్యార్థులకు పుస్తకాలు, వస్త్రదానం చేస్తూ సహాయపడుతున్నారు. వికలాంగ బాలలకు సైతం చేయూతనిస్తున్నారు. ఈ యువకుడి వృత్తి ఉద్యోగమైనా... సామాజిక బాధ్యతగా సేవలందిస్తున్నారు.

eT+ºÔáq+ |ŸçÜ_ó+_+ºH•,
eÖ'H•«'“•yî<ŠÈ*¢H•, eT'w¾¿kÍ<óŠ«+
|Ÿ~eT+~¿£\d¾#î_Ôû n«<ŠÆ+ ‘È+
ÿ¿£ØsÁT ‘ÈeT+fñ n~n«<ŠÆ+`,~HÛ{ì dŸeÖÈ+ µ
`eTH•l



హాస్యనటుడు ఆలీతో...

సినీహీరో శ్రీకాంత్‌చే సన్మానం

మెగా డైరక్టర్ వినాయక్‌తో...

ఎమ్.ఎల్.ఏ శ్రీమతి మద్దాల సునీతచే సత్కారం

ఉత్తమ ఉద్యోగిగా సన్మానం

జిల్లాకలెక్టర్‌చే ఉత్తమ సేవా పురస్కారం

# నా గురించి...



\- మనాశ్రీ

పేరు :
మద్దూరి నాగాదిత్య శ్రీనివాస్

కలం పేరు : మనాశ్రీ

అమ్మ, నాన్న :
శ్రీ మద్దూరి గణపతి శాస్త్రి, శ్రీమతి అన్నపూర్ణ

చదివింది : బి.ఏ.

పుట్టింది :
ప॥గో॥జిల్లా తాళ్ళపూడి మం॥, వేగేశ్వరపురం
బాల్యం, యవ్వనం, ఉద్యోగం అన్నింటికి వేదిక కొవ్వూరు

రచనలు :
సుమారు వందకు పైగా కవితలు,
కథలు, నాటికలు, పాటలు
ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి,
జనబలం, సంధ్యాజ్యోతి, బాలతేజం మొ॥ దిన, వార,
మాస పత్రికలలో ప్రచురితం



సత్కారాలు :
సినీ నటులు శ్రీకాంత్, ఆలీ, మంత్రులు,
శాసనసభ్యులు, ప్రముఖులచే 13 సన్మాన
సత్కారాలు.
ఈనాడు కవితల పోటీలో ద్వితీయ బహుమతి
వృత్తిపరంగా 2 సార్లు ఉత్తమ ఉద్యోగిగా జిల్లా
అవార్డులు